# మినీకథలు కొత్త రచయితలు

అప్పుడే ఆఫీసునుంచి వచ్చి స్కూటర్ దిగి అలుపు తీర్చుకుంటున్నాను. మా ఆరేళ్ళ శరత్ పరుగెత్తుకుంటూ వచ్చి ఏదో చెప్పాలని ప్రయత్నం చేస్తున్నాడు. కాని వాడి ఆరాటం పరుగువేగం ఆ మాటల్ని స్పష్టంగా తెలియనివ్వటంలేదు. ఇది గమనించిన మా శ్రీమతి వివరించిందేమంటే మా ఎదురింట్లో అద్దెకుంటున్న వెంకన్న అనే విద్యార్థిని పోలీసులు పట్టుకుపోయి తీవ్రంగా కొడుతున్నారని.

వెంకన్న యం.ఎ.ఫైనలియర్ స్టూడెంటు. ఉదయం పూట దినపత్రికలు వ చుతూ చిల్లర ఖర్చుకు సంపాదించుకుంటూ కుటుంబానికి సహాయపడుతుంటాడు. మా వీధిలో ఎవరయినా తల్లిదండ్రులు తమ పిల్లల్ని మందలించాల్సివసే వెంకన్నను ఆదర్శంగా తీసుకుంటారు. అటువంటి విద్యార్థిని పోలీసులు పట్టుకెళ్ళారంటే ఉండబట్టలేక స్థానిక సబ్ఇన్‌స్పెక్టర్‌గారితో కాస్త పరిచయం ఉన్న వాణ్ణి గనుక పోలీస్ స్టేషన్‌కెళ్ళాను విడిపించడానికి.

ఇన్‌స్పెక్టర్‌గారికి నమస్కరించి నేను వచ్చిన పని వివరించాను. పిల్లవాడు ఉత్తముడనీ. నేను జామీనుపడుతూ వదలిపెట్టమని కోరాను నేవెళ్ళిన ముహూర్తబలమో. వెంకన్నజాతక మహాత్యమోగాని మొహమాటంగానైనా అంగీకరించాడు."చూడండి సార్; మంచివాడంటున్నారు. ఎన్నడూ రానివారు ఈ రోజు స్టేషన్‌కొచ్చారు కాబట్టి ఒదిలేస్తున్నాం సార్! కానీ వీణ్ణో కంట కనిపెట్టి ఉండండి. చాలా డేంజరస్‌గా మారే అవకాశముంది ఎం ఏ స్టూడెంటంటున్నారు వీడికిదేం రోగం సార్. రెండు రోజుల్నించి లేబర్ కాలనీలోని వాళ్ళల్ని కల్లు, సారా త్రాగనీకుండంలేము. ఎవడైనా త్రాగడానికెడితే వాడికి వీడి బోడినీతులు బోధిస్తూ 'మీరంతా త్రాగడం మాని దుకాణాలెత్తివేసే పరిస్థితి తేవాల'ని ప్రచారం. కంట్రాక్టరేమో లక్షలు గుమ్మరించి పెట్టాం సార్ దుకాణాలు మూలబడుతున్నాయంటూ మొత్తుకుంటున్నాడు-గోడౌన్లల్లో సిమెంట్ బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారంటూ, కిరోసిన్ చాటుగా అమ్ముకుంటున్నారీ చౌక డిపో యజమానులంటూ వీళ్ళ దాడి. నిన్నటికి నిన్న 500 లీటర్ల కిరోసిన్ బ్లాక్ జరుగుతున్నదని పట్టుకుని ప్రజలకు పంచారట-

ఇదేనా సార్ వీళ్ళు చేయాల్సిన పని. ప్రభుత్వం ఉంద. విజిలెన్స్ డిపార్టుమెంటుంది. బుద్ధిగా చదువుకోక బయటి విషయాల్లో తలదూర్చటం మాకు పెద్ద తలనొప్పిగా తయారవడం ఈ మధ్య ఎక్కువైంది..." ఇంకా

ఁనే తపనతో మద్యపానానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించాం సార్. పండిట్ నెహ్రూ బ్లాక్‌మార్కెటీర్లను విద్యుత్ స్తంభాలకు ఉరితీయాలంటే మేం చేసిన పని ఆ నల్లబజారు సరుకును పది మందికీ పంచ



## విడని గొలుసు లంకెల ముడి

ఎ.జయశంకర్

ఇలాగే సాగుతూంది ఆయన ఉపన్యాసం.

నమస్కారం చెప్పి వెంకన్నను తీసుకుని బయలుదేరాను. ముఖమంతా పాలిపోయింది. పోలీసువాళ్ళ సన్మానం పొందిన వెంకన్న మోకాళ్ళు మోచేతులు ఏమంటున్నాయో చెప్పకనే తెలుస్తోంది-ఏ సమస్యలోకీ లోతుగా వెళ్ళడం ఇష్టంలేక చెప్పాను. వెంకన్నా యింకెప్పుడూ యిలాంటి గొడవల్లో తల దూర్చవద్దని.

"రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలకనుగుణంగా బాపూజీ భావనలు నిజం చేయడమే సార్. రాజ్యాంగం రాసుకున్నది ఎవరికోసం ఎందుకోసం సార్. ఇది చూస్తుంటే "విడని గొలుసు లంకెలముడి మరెత పేచి రాజ్యాంగం....."అనే మాట నిజమనిపిస్తోంది."

ఇలా సాగుతోంది వెంకన్న ఉపన్యాసం. అమాయకంగా కనపడే వెంకన్న గుండెల్లో ఎంత వేడి. ఎంత వాడి. విడని గొలుసు లంకెల ముడి.... నాలో నేను మననం చేసుకుంటూ స్కూటర్ నడుపుతున్నాను. యింకా యేం అగ్ని పర్వతాలు బద్దలవుతాయోనని.